క్లుప్తంగా

6న రాజుపేటలో కొత్తమహాలక్ష్మి అమ్మవారి పండగ


కొత్తమహాలక్ష్మి అమ్మవారు

మునగపాక : మండలంలోని రాజుపేటలో ఈనెల 6న కొత్త మహాలక్ష్మి అమ్మ వారి పండగను ఘనంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. ఉదయం నుంచి అమ్మవా రిని దర్శించు కునేందుకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారు. రాత్రికి గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించు కొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు


మూలపేటలో పెన్షన్లు అందజేస్తున్న సచివాలయ మండల కన్వీనర్ గణేష్

మునగపాక : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని సచివాలయాల మండల కన్వీనర్ పాలిమేర గణేష్ అన్నారు. మంగళవారం మండలంలోని మూలపేటకు మంజూరైన 25 అభయహస్తం పింఛన్‌లను ఆయన అందజేశారు. ఎన్నికల హామీల అమలు ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సర్పంచ్ బీశెట్టి గంగప్పలనాయుడు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్య నాయుడు, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ బొడ్డేడ చెల్ల య్యనాయుడు, పంచాయతీ కార్యదర్శి సూరి శెట్టి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్ల మంజూరు

మునగపాక: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని మూలపేట పంచాయతీ కన్వీనర్ బొడ్డేడ ఆదికుమార్ అన్నారు. ఏప్రిల్ నెల పింఛన్‌లను ఆయన మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు వచ్చే ఏడాది నుంచి రూ.3 వేల మేర పింఛన్ అందజేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ జగన్‌మోహన్‌రెడ్డికి తిరిగి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

రెండో రోజూ పెన్షన్ల పంపిణీ


కొత్తూరులో దివ్యాంగురాలికి పెన్షను అందజేస్తున్న దృశ్యం

రాంబిల్లి : మండలంలో వరుసగా రెండో రోజూ పింఛన్లు పంపిణీ కొనసాగింది. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు లబ్ధి దారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో కె.ఎస్. కొండలరావు పింఛన్లు పంపిణీని పర్యవేక్షించారు.

సమన్వయంతో పనిచేయాలి


సచివాలయంలో గ్రామ వలంటీర్లతో మాట్లాడుతున్న ఎంఎల్‌వో సతీష్

ఎస్.రాయవరం : గ్రామాల్లో గృహసారథులు, వలంటీర్లు కలిసి సమన్వయంతో పని చేయాలని ఎంఎల్‌వో సతీష్ అన్నారు. కొరుప్రోలు సచివాలయంలో మంగళవారం గ్రామ వలంటీర్లుతో సతీష్ సమావేశమయ్యారు. వలంటీర్లు నియమించిన గృహ సారథులతో ప్రజలకు సేవలు ఎలా అందివ్వాలో వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ పూర్తిగా చేరుతున్నదీ లేనిదీ సరి చూడాలన్నారు. సమావేశంలో సర్పంచ్ కొరపాటి గోపాలం, పంచాయతీ కార్యదర్శి రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

మళ్లీ మనదే గెలుపు

- జగన్ తిరిగి సీఎం అవడం ఖాయం
- జిల్లాలో మొదట గెలిచే సీటు యలమంచిలి
- ఎమ్మెల్యే కన్నబాబురాజు
- యలమంచిలిలో కార్యకర్తల విస్తృత సమావేశం



యలమంచిలిలో వైయస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి : అవినీతికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) అన్నారు. మంగళవారం యలమంచిలి గుర్రప్ప కల్యాణ మండపంలో 'జగనన్నే మన భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాలుగు మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు.
ఈనెల 7వ తేదీ నుంచి 20 వరకు జరిగే ' జగనన్నే మన భవిష్యత్తు' కార్యక్రమంలో ప్రతి గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ ఘనతలను వివరించాలని ఆయన పేర్కొన్నారు. గత చంద్రబాబునాయుడు ప్రభుత్వం అవినీతితో పరిపాలన సాగిస్తే, నేడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అవినీతికి తావులేకుండా ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. ఇటీవల కొన్ని పచ్చ పత్రికలు పనికట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని, ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ సీపీ విజయదుందుభి మోగించడం ఖాయమని అన్నారు. జిల్లాలో మొట్టమొదటిగా గెలిచే సీటు యలమంచిలి సీటు అని ఘంటాపథంగా చెబుతున్నాను అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లాలో నెంబర్ 1 స్థానంలో యలమంచిలి నియోజకవర్గం ఉందన్నారు.రానున్న ఎన్నికల తరువాత తెలుగుదేశం పార్టీ శాశ్వతంగా మూతపడనుందని, చంద్రబాబు, పప్పు లోకేష్‌కు ఇవే ఆఖరి ఎన్నికలని అభివర్ణించారు. 7వ తేదీ నుంచి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు సమన్వయంతో పారదర్శకంగా ఇంటింటికి వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను గూర్చి లబ్ధిదారులకు వివరించాలన్నారు. అలాగే వారి ఇంటికి ముఖ్యమంత్రి జగన్ బొమ్మ ఉన్న స్టిక్కరును అతికించి ఇంటి యజమాని సెల్‌కు ఒక స్టిక్కర్ అతికించి 8296082960 నంబరుకు మిస్డ్ కాల్ ఇస్తే వారి సెల్ నెంబర్‌కు వచ్చే ముఖ్యమంత్రి సందేశం వినిపించాలన్నారు. కార్యకర్తలే పార్టీ విజయానికి పునాది అని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175 సీట్లు కైవసం చేసుకోనేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు రొంగలి జగన్నాథం, మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, నాలుగు మండలాల ఎంపీపీలు బోదెపు గోవింద్, మళ్ల జయలక్ష్మి, గొట్టిముక్కల శ్రీనుబాబు, కోన లచ్చన్నాయుడు, నాలుగు మండలాల జెడ్పీటీసీలు దూళి నాగరాజు, పెంటకోట స్వామి సత్యనారాయణ, సేనాపతి సంధ్యారాణి, లాలం రాంబాబు, నర్మాల కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపుగుప్తా, నాలుగు మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బొద్దపు యర్రయ్యదొర, పిన్న మరాజు కిశోర్‌రాజు, దేశంశెట్టి శంకరరావు, ఆడారి అచ్చియ్యనాయుడు, కొల్లి త్రినాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు, దూది నర్సింహమూర్తి, డాక్టర్ త్రినాథ్, గొర్లె వెంకట్, నాలుగు మండలాల సచివాలయ కన్వీనర్లు కర్రి శివ, వీసం వాసు, రాజాన విజయ్, కొవిరి రామ కృష్ణ, పాల మేర శెట్టి గణేష్, నాలుగు మండలాల గృహసారథులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు గృహసారథులకు శిక్షణ

- ఎమ్మెల్యే బాబూరావు వెల్లడి


ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి : ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 'జగనన్నే మన భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు శిక్షణ కార్యక్రమం ఈ నెల 6వ తేదీన నిర్వహిస్తున్నట్టు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. గోకులపాడులోని తులసి కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఈ శిక్షణ, అవగాహన కార్యక్రమానికి నాలుగు మండలాలకు చెందిన ఎంపీపీలు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ముఖ్యనాయకులు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు హాజరు కావాలన్నారు. ఈ నెల 3వ తేదీన తాడేపల్లిలో జరిగిన ఎమ్మెల్యేల సమావేశంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారన్నారు. ఈ నెల 7వ తేదీ నుంచి గడప గడపకు కార్యక్రమం మళ్లీ ప్రారంభమవుతుందన్నారు.
నెలలో 20 రోజులు ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రభుత్వ పథకాల గురించి వారికి వివరించడంతోపాటు, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని సీఎం జగన్ ఆదేశించారని బాబూరావు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఈ దఫా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మళ్లీ 2024లో వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తెచ్చుకునే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని, దీనికి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులంతా సహకరించాలని బాబూరావు కోరారు.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండాలి


వలంటీర్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మునగపాక : ప్రజా సమస్యల పరిష్కారానికి వలంటీర్లు మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు కోరారు. మండలంలో నూతనంగా నియమితులైన వలంటీర్లకు ఆయన మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రమణమూర్తిరాజు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వలంటీర్లు వారధిగా సేవలందించాలన్నారు. తమకు కేటాయించిన 50 గృహాలకు మెరుగైన సేవలందించాలన్నారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు


రాజుగారిబీడులో దోమల నివారణకు ద్రావణాన్ని పిచికారీ చేస్తున్న సిబ్బంది

పాయకరావుపేట : పాయకరావుపేట గ్రామంలో దోమల నివారణకు పంచాయతీ చర్యలు చేపట్టింది. పట్టణంలో గల 20 వార్డుల్లోను డ్రైనేజీల్లో దోమల నివారణకు లార్వా ద్రావణం పిచికారీ చేస్తున్నారు. సాయంత్రం సమయంలో దోమల నివారణకు ఫాగింగ్ చేపడుతున్నారు. పట్టణంలో ప్రతి ఏరియాలోను పారిశుధ్య లోపం లేకుండా సర్పంచ్, ఉపసర్పంచ్‌లు గారా ఉషశ్రీ ప్రసాద్, జగతా భవానీ శ్రీనివాస్ చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి జె.చంద్రశేఖర్ దగ్గరుండి పంచాయతీ సిబ్బందితో పారిశుధ్య పనులు చేపడుతున్నారు.

అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు


బదిలీ అయిన హౌసింగ్ ఏఈ భవ్యతేజను సత్కరిస్తున్న దృశ్యం

మునగపాక : విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు తగిన గుర్తింపు ఉంటుందని ఎంపీడీవో పి.రవికుమార్ అన్నారు. మునగపాక మండల హౌసింగ్ ఏఈగా పనిచేసి దేవరాపల్లికి బదిలీపై వెళ్లిన భవ్యతేజను మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భవ్యతేజ జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఈవోఆర్డీ ఈశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ గ్రామసభలు


దిమిలిలో గ్రామసభ

రాంబిల్లి: మండలంలో దిమిలి, పెదకలవలాపల్లి గ్రామాల్లో మంగళవారం సోషల్ ఆడిట్(సామాజిక తనిఖీ) గ్రామసభలను నిర్వహించారు. గ్రామ స్థాయిలో సామాజిక తనిఖీ బృందం ఈ రెండు గ్రామాల్లో విచారణ నిర్వహించింది. ఈ విచారణ నివేదికలను డీఆర్పీలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొటాపు లక్ష్మి, సర్పంచ్‌లు బంగారు చిలుకు, యలమంచిలి కనకారావు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి జి.రాజుబాబు, ఫీల్డు అసిస్టెంట్ కరణం అన్నపూర్ణ పాల్గొన్నారు.

వైద్య సేవలకు సత్కారం

కశింకోట : ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా కశింకోట పీహెచ్‌సీ వైద్య ఆరోగ్య సిబ్బందిని బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు మంగళవారం సత్కరించారు. అమృతోత్సవాల్లో భాగంగా కరోనా సమయంలోనూ, ఆ తర్వాత అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వైద్యాధికారి తిరుపతిరావు, సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మి, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, బ్రహ్మకుమారీలు విజయ, ధనలక్ష్మి, ఆర్‌ఈసీఎస్ మాజీ డైరెక్టర్ పెంటకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


సన్మానం అనంతరం కశింకోటలోని పీహెచ్‌సీ సిబ్బందితో బ్రహ్మకుమారీస్

గణపర్తిలో రక్తదాన శిబిరం

మునగపాక : మండలంలోని గణపర్తిలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని జనసేన నియోజకవర్గ కన్వీనర్ సుందరపు విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యువకుడు ఆరునెలలకొకసారి రక్తదానం చేయడం అలవరుచుకోవాలన్నారు. రక్తదానం చేయడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చన్నారు.రక్తదాన శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన కాళ్ల చంద్రమోహన్‌ను ఆయన అభినందించారు.

మాతా,శిశు మరణాల నియంత్రణే లక్ష్యం


మాట్లాడుతున్న పీహెచ్‌సీ వైద్యాధికారి అనిల్‌కుమార్

మునగపాక : మాతా, శిశు మరణాలు తగ్గేలా చూడాలని పీహెచ్‌సీ వైద్యాధికారి అనిల్‌కుమార్ కోరారు. మంగళవారం పీహెచ్‌సీ ఆవరణలో ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మాతృ, శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం కిల్కారీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. గర్భిణులు, బాలింతలు, శిశువుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వారిని ఆరోగ్యపరంగా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేందుకు కిల్కారీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. సీహెచ్‌వో దేవకాంత, ఆరోగ్య పర్యవేక్షకులు ఉమామహేష్, సీతామహలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీదేవీతల్లి ఆలయ అభివృద్ధికి రూ.20వేల విరాళం


ఉమ్మలాడలోని శ్రీ దేవీ తల్లి అమ్మవారికి విరాళం అందజేస్తున్న మజ్జి ఉపేంద్ర

మునగపాక: ఉమ్మలాడలోని శ్రీ దేవీతల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధికి మజ్జి రామస్వామినాయుడు కుమారుడు ఉపేంద్ర మంగళవారం రూ.20వేల విరాళం అందజేశారు. ఆలయకమిటీ చైర్మన్ పల్లె అప్పలనాయుడుకు ఈ మొత్తం అందజేశారు. అప్పలనాయుడు మాట్లాడుతూ దేవీతల్లి అలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారని, వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సతివాడ శ్రీను,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హైవేపై భారీ ట్రాలర్లు


కశింకోట వద్ద జాతీయ రహదారిపై తరలి వెళుతున్న భారీ ట్రాలర్

కశింకోట : కశింకోట వద్ద జాతీయ రహదారిపై రెండు పొడవైన పెద్ద ట్రాలర్లు స్థానికుల్ని ఆశ్చర్యానికి గురిచేశాయి. చెన్నై ప్రాంతం నుంచి అస్సాంకు భారీ ఇంజినీరింగ్ యూనిట్లను రెండు కంటైనర్లు తీసుకెళ్లాయి. ఒక్కొక్క కంటైనర్‌కు 66 చక్రాలున్నాయి. ముందు ఇంజిన్ భాగంలో పది చక్రాలు, కంటైనర్ భాగంలో ముందు, వెనుక కలిపి 56 చక్రాలతో చాలా పొడవుగా ఉంది. దీంతో వీటిని పిల్లలు, వృద్ధులు ఆసక్తిగా తిలకించారు.

డప్పుకళాకారుల పింఛన్ పునరుద్ధరణ

- జనవరిలో సాంకేతిక సమస్య
- సరిచేసి ఈ నెల నుంచి చెల్లించిన ప్రభుత్వం


డప్పు కళాకారులకు పింఛను బట్వాడా చేస్తున్న సర్పంచ్ తదితరులు

నక్కపల్లి: మండలంలో దేవవరం గ్రామంలో నలుగురు డప్పు కళాకారులకు పింఛను పునరుద్ధరించారు. ప్రభుత్వం ప్రతిఏటా జనవరి నెలలో కొత్త పింఛన్లు మంజూరు చేస్తుంది. వీరికి కూడా జనవరి నెలలోనే పింఛన్లు మంజూరు చేసి నిధులు కూడా కేటాయించింది. వలంటీర్లు వీరికి పింఛను అందజేసే సమయంలో బయోమెట్రిక్ తీసుకుని పింఛను అందజేయాల్సి ఉంది. పింఛను బట్వాడా సమయంలో కొత్తగా మంజూరయిన డప్పుకళాకారులకు బయోమెట్రిక్ ఇబ్బందుల వల్ల సాంకేతిక సమస్య తలెత్తింది. వీరికి మంజూరైన నగదును తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు. ఈ సమస్యను సర్పంచ్ రాఘవకుమారి సచివాలయ సిబ్బంది ఎంపీడీవో ద్వారా జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీడీవో సీతారామరాజు ప్రత్యేక చొరవ తీసుకుని ఏప్రిల్ నెల నుంచి వీరికి పింఛన్ మంజూరయ్యేలా కృషి చేశారు. ప్రభుత్వం సాంకేతిక సమస్యలను పరిష్కరించి వీరికి ఏప్రిల్ నెల నుంచి పింఛన్ మంజూరు చేసింది. దీంతో మంగళవారం సర్పంచ్ రాఘవకుమారి, కారదర్శి శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయకులు గొర్ల నర్సింహమూర్తి చేతుల మీదుగా ఈ డప్పు కళాకారులకు పింఛను సొమ్ము బట్వాడా చేశారు. దీంతో లబ్ధిదారులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. జనవరి నెలలో తమకు మంజూరయిన పింఛను సొమ్ము అందజేసి తిరిగి ఏదో సమస్య వచ్చిందని చెప్పి వెనక్కి తీసుకున్నారని, ఇక మంజూరు కాదనే ఆందోళనలో ఉండగా జగనన్న ప్రభుత్వం మా పింఛనును యథావిధిగా పునరుద్ధరించి తిరిగి తమకు అందజేయడం ఆనందంగా ఉందని లబ్ధిదారులు మసురపు సింహాచలం, గంపల అప్పారావు తదితరులు తెలిపారు. ఇటువంటి సాంకేతిక సమస్య మండలంలో నెలకొన్న అన్ని గ్రామాల్లోను పరిష్కరించి సుమారు 22 మందికి పైగా డప్పు కళాకారులకు పింఛను ఈనెల నుంచి అందజేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

సచివాలయాల్లో సేవలపై అవగాహన కల్పించాలి


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో సీతారామరాజు

నక్కపల్లి : సచివాయాల్లో ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న సేవలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సీతారామరాజు సూచించారు. మంగళవారం ఆయన డీఎల్‌పురం, బంగారయ్యపేట సచివాలయాలను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలను గురించి ఆరా తీశారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఈకేవైసీ, ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం, స్కిల్ డెవలప్‌మెంట్ యాప్ డౌన్లోడ్ వంటి కార్యక్రమాలను గురించి తెలియజేశారు. సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవలకు సంబంధించిన నగదును వెంటనే ప్రభుత్వ ఖాతాల్లో జమ చేయాలన్నారు. బంగారయ్యపేట సచివాలయాన్ని సందర్శించిన అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామంలో సేకరించిన తడి పొడి చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించి వర్మి కంపోస్టు ఎరువు తయారు చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనాలు, ఆర్‌బీకేలను పరిశీలించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ, సర్పంచ్‌లు కిల్లాడ రామకృష్ణ, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందాలి


తురంగలపాలెంలో పొలంబడిపై రైతులకు వివరిస్తున్న వ్యవసాయధికారులు

యలమంచిలి : తక్కువ ఖర్చుతో అధిక దిగుబడినిచ్చే పంటలను రైతులు నాటాలని యలమంచిలి ఏడీఏ రవిప్రకాష్ అన్నారు. మంగళవారం యలమంచిలి మండలం తురంగలపాలెం గ్రామంలో పొలం బడి కార్యక్రమంలో భాగంగా ఆయన రైతులకు పంటల సాగుపై ఆశించే పురుగులు, తెగుళ్ల గుర్తించి ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహయకులు పంటలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి రైతులకు సూచనలందించి వారికి వివిధ చార్ట్‌ల రూపంలో పంటపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం రైతులు ఏయే మందులు వాడాలి అని వివరించారు. కార్యక్రమంలో ఏవో ఉమాదేవి, వ్యవసాయాధికారులు స్వాతి, దివ్య, రీనా, అనురాధ, లలిత, అరుణ, ఏఈవో దేవుడు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి జాతర మహోత్సవాలు


చౌడువాడలో చిట్టి పైడిమాంబను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ డీవీఎస్ఎన్ రాజు


పందూరు ఇందేశమ్మ తల్లి ఆలయంలో భక్తుల పూజలు

కోటవురట్ల : చౌడువాడ గ్రామంలో చిట్టి పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. అమ్మవారి ఆలయానికి వేకువ జాము నుంచి భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రసాద వితరణ, మజ్జిగ పంపిణీ చేశారు. అలాగే పందూరులో ఇందేశమ్మతల్లి జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వరాహనది తీరాన ఘాట్‌రోడ్డులో వేంచేసి ఉన్న ఇందేశమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రెండు ఆలయాలను మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు దర్శించి పూజలు చేశారు.

ఘనంగా మొదలైన చోడమాంబిక అమ్మవారి పండగ


అమ్మవారి సన్నిధిలో భక్తులు


ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని చోడపల్లి వెలసిన చోడమాంబిక అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా ప్రారంభం అయ్యింది. తెల్లవారు జాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయాల పరిసరాల్లో సందడి నెలకొంది. భక్తుల కోలాహలంతో పాటు, పలు విక్రయల స్టాల్స్ నడుమ చోడపల్లిలో ఉత్సాహ వాతావరణం నెలకొంది. పండగను పురస్కరించుకొని జిల్లా స్థాయి గుర్రాల పరుగు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సర్పంచ్ గండిబోయిన వెంకట్ లాంఛనంగా ప్రారంభించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ విష్ణు హాస్పటల్స్, సురక్షా హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 150 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.